## మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ప్రకటన సంఖ్య డి/257/2019 తేది 05-03-2019

### మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6వ తరగతిలో 2019-20 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటన

1. మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల, బాలికల పాఠశాలల్లో 2019-20 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతి (ఇంగ్లీషు మీడియం)లో ప్రవేశం కొరకు బిసి, ఎస్సి, ఎస్టి మరియు ఇబిసి లకు చెందిన తెలంగాణలోని 33 జిల్లాల విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. **తేది 30-04-2019** నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడతారు.

2. **ప్రవేశమునకు అర్హత :**
   a) 6వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2018-19 సం.లో 5వ తరగతి **చదివి** ఉండాలి.

**వయస్సు:**

- తేది 31/08/2019 **నాటికి 12 సంవత్సరాలకు మించకూడదు. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**

3. విద్యార్థుల తల్లిదండ్రుల/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.1,50,000/- పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2,00,000/- కు మించరాదు. దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
4. **దరఖాస్తు చేయు విధానం:** అభ్యర్థులు పై అర్హతలను పరిశీలించుకుని సంతృప్తి చెందిన తరువాత ఏదేని PAYMENT GATEWAY ద్వారా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ రూ. 100/- చెల్లించి, mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తేది 08-03-2019 నుండి **10-04-2019** లోగా దరఖాస్తు చేసుకోవాలి.
5. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ తేది: 23-04-2019

పూర్తి వివరాల కొరకు ఏదైనా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం నందు కానీ, హైదరాబాద్, రూం. నెం. 206, 2వ అంతస్తు, డి. ఎస్. ఎస్. భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ లో **గల** సంస్థ కార్యాలయంలో, కార్యాలయ పని వేళల్లో స్వయంగా కానీ లేదా ఈ క్రింది ఫోన్ నెంబరులో సంప్రదించగలరు. 040-23322377, 23328266.

సం/ మల్లయ్య బట్టు,
కార్యదర్శి,
మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ
వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

// **ఆదేశానుసారం** //

**సహాయ కార్యదర్శి**